సాయి రామాయ శశి, సూర్య వహ్ని నయనాయ
సాయి త్రయ మధ్యమాయ, స్వస్తి మంగళం.    || సాయి ||

1. సత్యసాయి నామాయ, నిత్య భక్త వరదాయ
ఈప్సితార్థ సిద్ధకాయ, ఇష్ట మంగళం.    || సాయి ||

2. ఈశ్వరాంబ నందనాయ, ఐశ్వర్య దాతాయ,
విశ్వ భక్త సేవితాయ, విమల మంగళం.    || సాయి ||

3. పర్తి వాసాయ, పరమ భక్త హృదయ వాసాయ, మ
ధుర మూర్తి మోహనాయ, మహిత మంగళం. || సాయి ||

4. భృత్యు ఆర్త రక్షకాయ, భక్త బహుళ పోషకాయ
ప్రత్యక్ష దైవాయ, ప్రణతి మంగళం.    || సాయి ||

5. మందహాసాయ, మృదు సుందర రూపాయ
చందన సుగంధాయ,  చారు మంగళం    || సాయి ||

6. శాంత స్వరూపాయ, చరణ దాస సేవితాయ
భ్రాంతి, చింత నాశకాయ, భూరి మంగళం    || సాయి ||

7. సర్వ సృష్టి కర్తాయ, సర్వేశ్వర రూపాయ,
సర్వ సౌఖ్య దాయకాయ, సర్వ మంగళం.    || సాయి ||

రమాకాంతరావు చాకలకొండ
March 16, 2007  Cincinnati OH USA